## పురసేవలు సులభతరం చేసేందుకు పురమిత్ర యాప్‌ను సద్వినియోగం చేసుకోండి: మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు




**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 27 :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభతరం చేసేందుకు "పురమిత్ర" యాప్‌ను ప్రవేశపెట్టిందని మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు తెలిపారు. ఇంటి పన్ను, నీటి పన్ను చెల్లింపులు, మొబైల్ రీఛార్జ్ వంటి మొత్తం 150 రకాల పౌర సేవలను ఈ యాప్ ద్వారా ఒకేచోట పొందవచ్చని ఆయన అన్నారు. ఈ యాప్ ద్వారా కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రజలు సులభంగా సేవలను పొందవచ్చని, ఇది సమయాన్ని ఆదా చేయడమే కాకుండా ఖర్చును కూడా తగ్గిస్తుందని శ్రీహరి బాబు వివరించారు. ప్రజలందరూ ప్లే స్టోర్ నుండి "పురమిత్ర" యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, ఈ సేవలను ఉచితంగా పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పురమిత్ర యాప్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు


# జగన్ సృష్టించిన ఆర్థిక సమస్యలే, నేటికీ ప్రజా సంక్షేమానికి, రాష్ట్రప్రగతికి అడ్డంకిగా మారాయి

**ప్రజలకు మేలుచేయాలన్న ముఖ్యమంత్రి ఆలోచనలకు సరిపడా ఆదాయం లేదు. వస్తున్న ఆదాయం జీతాలు.. గతపాలకులు చేసిన అప్పుల వడ్డీలకే సరిపోతోంది. నాదెండ్ల పీ.ఏ.సీ.ఎస్ లో గత ప్రభుత్వంలో రూ.300కోట్లు మోసం జరిగింది. గత పాలకులు ప్రజల్నే కాక బ్యాంకుల్ని మోసగించి, వేలకోట్లు కాజేశారు. పీ.ఏ.సీ.ఎస్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ప్రత్తిపాటి.**









**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 27**
నాదెండ్ల : పీ.ఏ.సీ.ఎస్ లో గత ప్రభుత్వంలో రూ.300కోట్ల మోసం జరిగిందని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజల్నే కాక, బ్యాంకుల్ని కూడా మోసగించిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. కూటమిప్రభుత్వం సమగ్రవిచారణ జరిపి, ప్రజల సొమ్ము తిన్న వాళ్ల ఆటకట్టిస్తుందన్నారు. నాదెండ్లలో ఆదివారం జరిగిన పీ.ఏ.సీ.ఎస్ త్రీమెన్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడారు.

**కొందరు అధికారుల్లో ఇంకా పాతవాసనలు పోలేదు..**

నాదెండ్ల మండలపరిధిలోని సొసైటీపరిధిలో 10 గ్రామాలున్నాయని, ఆయా గ్రామాల పరిధిలోని రైతులకు ఇబ్బందులు లేకుండా ఎరువులు పంపిణీ చేయాలని, రుణాలుకూడా సకాలంలో అందించాలని ప్రత్తిపాటి సూచించారు. రైతులవద్ద ఉన్న పొగాకు మొత్తం కొనాలనే ఆలోచనలోనే ప్రభుత్వం ఉందన్న ప్రత్తిపాటి, ఆర్థిక సమస్యలవల్లే కొంత తాత్సారం జరుగుతోందన్నారు. అధికారులు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. నిర్లక్ష్యంగా, నిస్తేజంగా వ్యవహరిస్తున్న యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి కొంతవరకు గాడిలో పెట్టారన్న ప్రత్తిపాటి, ఇప్పటికీ కొందరు అధికారుల్లో గతప్రభుత్వ వాసనలు పోలేదన్నారు. అభివృద్ధి.. సంక్షేమం విషయంలో కొందరు అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగానే వ్యవహరిస్తున్నారన్నారు.

**ప్రజలకు మంచిచేయాలన్న ముఖ్యమంత్రి సంకల్పానికి, గత ప్రభుత్వ ఆర్థిక సమస్యలే అడ్డంకిగా మారాయి**

జగన్ చేసిన అప్పులు తప్ప... రాష్ట్రానికి ఆదాయం లేకుండా పోయిందన్న ప్రత్తిపాటి, పెట్టుబడుల సాధనతో పాటు, రాష్ట్ర ఆదాయం పెంపుకోసం ముఖ్యమంత్రి తీవ్రంగా శ్రమిస్తున్నారన్నారు. ప్రభుత్వానికి వచ్చే అరకొర ఆదాయం జీతాలు.. వడ్డీలకే సరిపోతోందన్నారు. ప్రజలకు మరింత మేలుచేయాలన్న ముఖ్యమంత్రి సంకల్పానికి గత పాలకులు చేసిన ఆర్థిక విధ్వంసం పెద్ద అడ్డంకిగా మారిందని ప్రత్తిపాటి చెప్పారు. ఎన్ని సమస్యలున్నా ప్రజలకు అందించే సంక్షేమంలో చంద్రబాబు ఎక్కడా రాజీపడటం లేదన్నారు. రైతులు కష్టాల్లోఉన్నారన్న ప్రత్తిపాటి... నీటి వసతికోసం నియోజకవర్గవ్యాప్తంగా వాగుల్ని బాగుచేయడంతో పాటు, లిఫ్టుల ఆధునికీకరణ పనులు చేపట్టామన్నారు.

**నాయకుల మధ్య ఐక్యత, సమన్వయం ఉంటేనే అభివృద్ధి, విజయం సాధ్యం**

గ్రామాల అభివృద్ధికోసం నాయకులంతా ఒకేతాటిపై నిలవాలని, ఆధిపత్య ధోరణిని విడనాడాలని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. విబేధాలు.. గ్రూపులున్న చోట కఠిన నిర్ణయాలే తీసుకుంటానని, ప్రతి ఎన్నికలో టీడీపీ విజయం సాధించాలంటే పార్టీలు, వర్గాలకు అతీతంగా అందరూ ఒకేమాటపై నిలవాలన్నారు. సమన్వయం, ఐక్యతతోనే నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాసంక్షేమం సాధ్యమవుతుందన్నారు. 2014–19లో రూ.4వేలకోట్లకు పైగా నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధిచేసినా నాయకుల మధ్య విబేధాలు, అనైక్యతవల్లే గత ఎన్నికల్లో ఓడిపోయామని ప్రత్తిపాటి తెలిపారు. ప్రభుత్వాలు మారితే ప్రజలతో సహా అందరికీ నష్టమనే నిజాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. నియోజకవర్గంలో మరోజెండా ఎగరకుండా ఉండాలంటే పార్టీఅధిష్టానం ఆదేశాలు, ఆలోచనల ప్రకారమే అందరూ నడుచుకోవాలని, వ్యక్తిగత ఆలోచనలు, స్వార్థ రాజకీయాలు వదిలేయాలని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు.

**రైతుల రుణాల విషయంలో పారదర్శకంగా వ్యవహరించండి..**

సొసైటీలో రూ.6 వేలకోట్ల నిధులున్నాయని, వాటిని వ్యవసాయ, వ్యాపార అవసరాలకు సక్రమంగా వినియోగించాలని, రైతులకు రుణాల అందచేతలో పారదర్శకంగా వ్యవహరించాలని ప్రత్తిపాటి నూతన పాలకవర్గానికి సూచించారు. సొసైటీ అధ్యక్షునిగా సౌమ్యుడు, వివాదరహితుడు అయిన నల్లమోతు హరిబాబును, సభ్యులుగా చెంచు ఆంజనేయులు (జనసేన), లక్ష్మా రెడ్డిని నియమించడం జరిగిందన్నారు.

**రైతులకు మేలు చేయడంలో ముందుంటాను : నల్లమోతు హరిబాబు (సొసైటీ నూతన అధ్యక్షులు)**

సొసైటీ తరుపున రైతాంగానికి మేలుచేయడానికి ఎప్పుడూ ముందుంటానని, ఆ విషయంలో బ్యాంకులు కూడా సహకరించాలని సొసైటీ నూతన అధ్యక్షులు నల్లమోతు హరిబాబు కోరారు. సొసైటీ సేవల్ని మరింత విస్తరిస్తామని, రైతులకోసం కొత్త ఆలోచనలు కార్యరూపంలో పెడతామని చెప్పారు. తనను సొసైటీ అధ్యక్షునిగా ఎన్నుకున్నవారికి.. కీలక బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకి కృతజ్ఞతలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్టు హరిబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పఠాన్ సమాధ్ ఖాన్, జయరామిరెడ్డి, కందుల రమణ, మద్దినేని సుబ్బారావు, కోడె హనుమంతరావు, కందిమల్ల రఘురామారావు , వీర రెడ్డి , దగ్గుమల్లి హరిగోపాల్, పెంట్యాల శేషయ్య, శరత్ , రామారావు నెల్లూరి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులున్నారు.

## మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం గారి చిత్రపటానికి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పిస్తున్న ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా మరియు కమిటీ ప్రతినిధులు



**విజయవాడ రూరల్, పెన్ పవర్, జులై 27**
రాష్ట్ర కమిటీ సభ్యుడు షేక్ సోహెబ్ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం గారి వర్ధంతి కార్యక్రమం కండ్రిక మెయిన్ రోడ్ లో గల ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా ముందుగా మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ పేపర్ బాయ్ నుండి రాష్ట్రపతిగా ఎన్నికైన మహోన్నతమైనటువంటి వ్యక్తి అబ్దుల్ కలాం గారిని అన్నారు విద్యార్థిని విద్యార్థులు రాజకీయ నాయకులు ఆయన్ని ఆదర్శంగా తీసుకొని పనిచేస్తే రాష్ట్రాలు బాగుపడతాయని ప్రజల కష్టాలు కూడా తీరుతాయని ఈరోజు చోటా నాయకుడు దగ్గర నుండి ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రి , ముఖ్యమంత్రిగా పనిచేసిన కొందరు అవినీతిలో కూరుకు పోయారని అలా కాకుండా అబ్దుల్ కలాం గారిని ఆదర్శంగా తీసుకొని నీతిగా నిజాయితీగా పని చేయాలని ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందించాలని కోరారు 11వ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఎన్నికయ్యారు పద్మభూషణం ,భారతరత్న అవార్డు గ్రహీత మరెన్నో అవార్డులు సొంతం చేసుకున్నాడు మిస్సైల్ మెన్ గా గుర్తింపు పొందారు తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారిని రాష్ట్రపతిగా పనిచేసిన అబ్దుల్ కలాం గారిని ఆదర్శంగా తీసుకొని ఈరోజు ఆజాద్ ముస్లిం కమిటీ అని స్థాపించి ముస్లిం మైనార్టీల సమస్యల పై పోరటాలు చేస్తూనే ఇంకొక పక్కన పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాల్లో కూడా ముందు బాగాన ఉంటూ ముస్లిం మైనార్టీలందరికీ అందుబాటులో ఉన్న కమిటీ ఆజాద్ ముస్లిం కమిటీ అని అన్నారు ఈ కార్యక్రమంలో ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా సాజిద్ అలీ, ఆజాద్ ముస్లిం కమిటీ ఏపీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సయ్యద్ మౌలాలి , రాష్ట్రకార్యదర్శి అబ్దుల్ అజీజ్ ,నగర అధ్యక్షులు సిలార్ బేగ్, పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ అబ్దుల్ అలీ, సత్తనపల్లి ఇంచార్జ్ అబ్దుల్ రజాక్ ,నగర మహిళా ప్రధాన కార్యదర్శి గుల్నాజ్ బేగం , సెంట్రల్ యూత్ ఉపాధ్యక్షులు భాష, 61 వ డివిజన్ ప్రధాన కార్యదర్శి యం డి రఫీ, 57వ డివిజన్ మహిళా కార్యదర్శి షేక్ గౌసియా, 57,62వ డివిజన్ యూత్ అధ్యక్షులు మన్సూర్ , హఫీజ్ యూసఫ్ ,తదితర కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఫ్లోరోసిడ్ ఇంజక్షన్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోండి !

### బోధ వ్యాధిగ్రస్తుల ప్రాణాలు కాపాడండి! -కృష్ణాజిల్లా డ్రగ్స్ అధికారులకు డా. కొల్లూరి విజ్ఞప్తి !

**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 27:**
కృష్ణాజిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం మచిలీపట్నం మన కన్వెన్షన్ హాల్ నందు జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కృష్ణ ఎన్టీఆర్ జిల్లాల అసిస్టెంట్ డైరెక్టర్ డ్రగ్స్ కంట్రోలర్ అడ్మినిస్ట్రేషన్ కోట అనిల్ కుమార్ విశిష్ట అతిథులుగా మచిలీపట్నం డ్రగ్ ఇన్స్పెక్టర్ బొంతు అన్వేష్ రెడ్డి విజయవాడ జోన్ 3 డ్రగ్స్ ఇన్స్పెక్టర్ బి.గోపాలకృష్ణ ఈగల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం వీరాంజనేయులు అసిస్టెంట్ డైరెక్టర్ (రిటైర్డ్) పరుచూరి రాంబాబు ఈ సమావేశంలో పాల్గొని కృష్ణాజిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ వ్యాపారులకు ఎన్ఆర్ఎక్స్ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో పెడన హోల్సేల్ అండ్ రిటైల్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్న) మాట్లాడుతూ బోధ వ్యాధిగ్రస్తులు వినియోగించే ఫ్లోరోసిడ్ ఇంజక్షన్స్ తయారీదారులు నిలిపివేశారని ఈ మందు లేకపోవడం వలన బోధ వ్యాధి గ్రస్తులు పలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటూ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఫ్లోరిసిడ్ ఇంజక్షన్స్ ఏర్పాటుకు తగు చర్యలు తీసుకొని బోధవ్యాధి గ్రస్తుల ప్రాణాలు కాపాడాలని ఆంధ్రప్రదేశ్ కృష్ణాజిల్లా డ్రగ్స్ అధికారులకు డా. కొల్లూరి విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన కృష్ణాజిల్లా డ్రగ్స్ అధికారులు పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కృష్ణాజిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బృందావనం నారాయణ బట్ ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ గుప్తా కోశాధికారి తోట వాసు ఆధ్వర్యంలో నిర్వహించిన కృష్ణాజిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశానికి కృష్ణా జిల్లా నలుమూలల నుండి కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ వ్యాపారులు అధిక సంఖ్యలో విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## ఎమ్మెల్యే డా. చదలవాడ అరవింద్ బాబు బీసీ సంక్షేమ కమిటీలో సభ్యులుగా నియామకం




**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 27**
నరసరావుపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే డా. చదలవాడ అరవింద్ బాబు బీసీ సంక్షేమ కమిటీలో సభ్యులుగా నియామకం. ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపత్రుడు అధ్యక్షతన 2025–26 సంవత్సరానికి గాను శాసనమండలి మరియు శాసనసభ సంయుక్త కమిటీలను ప్రకటించారు. ఈ సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డా. చదలవాడ అరవింద్ బాబు శాసనసభ నుండి బ్యాక్వర్డ్ క్లాసెస్ సంక్షేమ కమిటీ (బిసి వెల్ఫేర్ కమిటీ) సభ్యునిగా నియమితులయ్యారు. బీసీ వర్గాల అభ్యున్నతిని లక్ష్యంగా చేసుకొని, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి ప్రజల్లో విశేషమైన ఆదరణ పొందిన డా. చదలవాడ అరవింద్ బాబు ఈ నియామకం, సామాజిక న్యాయం సాధనకు మరింత బలోపేతం చేస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ కమిటీ ద్వారా బీసీ వర్గాల అభివృద్ధికి మరింత నిబద్ధతతో పనిచేసే అవకాశం ఆయనకు లభించిందని పలువురు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేశారు. సంక్షేమం కోసం నిరంతర కృషి చేస్తూ, సామాజిక సమానత్వం పట్ల నిబద్ధతను చాటుకుంటున్న డా. చదలవాడ అరవింద్ బాబుకి పల్నాడు జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదాలను ఆషామాషీగా తీసుకోకండి, కఠినంగా నియంత్రించండి! ..మాదాసు భాను ప్రసాద్



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 27 :**
ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మన రాష్ట్రానికి చెందిన ఇద్దరు డీఎస్పీలు మృతి చెందటం, అడిషనల్ ఎస్పీ మరియు డ్రైవర్ కి తీవ్ర గాయాలు అవటం వారు ప్రాణాపాయ స్థితిలో ఉండటం విచారకరం అని లోక్ సత్తా పార్టీ నాయకులు మాదాసు భాను ప్రసాద్ అన్నారు. రోడ్డు ప్రమాదం ఎవరికి ఎప్పుడు ఎలా సంభవిస్తుందో తెలియదు అని, అధికారులం కదా మాకేంటి అని అనుకోవడానికి వీలులేదని ప్రమాదం ఎటు నుంచి అయినా సంభవించవచ్చు అనేదానికి నిదర్శనం ఈ యాక్సిడెంటే అని అన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరిగే రోడ్డు ప్రమాదాలలో ఒక్క భారతదేశంలోనే 10 శాతం జరుగుతున్నాయనే విషయాన్ని గుర్తించాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి ప్రమాదాలను నియంత్రించుటకు రాష్ట్రస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు. కమిటీల సూచనలను పటిష్టంగా అమలు చేయగలిగినప్పుడే రోడ్డు ప్రమాదాలను నియంత్రించడం సాధ్యమవుతుందని అన్నారు. కొందరు డ్రైవర్లు అదనపు డ్యూటీ లతో తగినంత విశ్రాంతి, నిద్ర లేకుండా వాహనాలను నడుపుతున్నారని, కొందరు మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తున్నారని, కొందరు అత్యుత్సాహంతో రాష్ డ్రైవింగ్ చేస్తున్నారని, అంతేకాకుండా మైనర్లు డ్రైవింగ్ చేస్తున్నా కఠినంగా నియంత్రించే పరిస్థితులు లేకపోవడం విచారకరమని ఇప్పటికైనా ఆ దిశగా ప్రయత్నం చేయాలని కోరారు. ప్రతీ అంశాన్ని ఇట్టే పసిగట్టే సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినా, కొందరు ఆకతాయిలు రోడ్లపై నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్నారు అంటే, ఇది అధికారుల యొక్క మెతక వైఖరి మరియు నిస్సహాయతను తెలియజేస్తుందని అన్నారు.

## అసెంబ్లీ మైనారిటీ కమిటీ చైర్మన్ గా. ఎమ్మెల్యే.నసీర్



**పెన్ పవర్, గుంటూరు, జులై.27**
సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే
మైనారిటీ అభ్యున్నతికి కృషి చేస్తానని వెల్లడి అసెంబ్లీ మైనారిటీ కమిటీ చైర్మన్ గా గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం రాత్రి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ తనను ఈ పదవికి ఎంపిక చేసిన సీఎం చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి లోకేశ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో మైనారిటీ సంక్షేమానికి, అభ్యున్నతికి కృషి చేస్తానని చెప్పారు. మైనారిటీ జీవన ప్రమాణాలు పెంచేందుకు, ఆర్థిక ప్రగతి సాధించేందుకు అసెంబ్లీ వేదికగా చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక... కమిషనర్ పులి శ్రీనివాసులు

**పెన్ పవర్, గుంటూరు, జులై.27.**
సోమవారం డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక... కమిషనర్ పులి శ్రీనివాసులు ఈ నెల 28వ తేది సోమవారం గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి ఉదయం 9:30 నుండి 10:30 గంటల వరకు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్ (0863-2224202) కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అనంతరం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా కౌన్సిల్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.



# చంద్రబాబు కష్టమంతా రాష్ట్రప్రగతి.... భావితరాల క్షేమం కోసమే

పనిచేసే ప్రభుత్వానికి... ప్రజల్ని విస్మరించిన దోపిడీదారులకు బేధాన్ని గుర్తించండి :ప్రత్తిపాటి

దేశంలో ఏ నాయకుడు ఇవ్వని సంక్షేమం చంద్రబాబు ప్రజలకు అందిస్తున్నారు : ప్రత్తిపాటి.

ఒక్క బొప్పూడిలోనే సంవత్సరానికి రూ.4కోట్ల పింఛన్లు అందిస్తున్నారు : ప్రత్తిపాటి.

రూ.90 లక్షలకు పైగా తల్లికి వందనం సాయం పంపిణీచేశారు : ప్రత్తిపాటి.

ఏపీ ప్రగతిని కాంక్షించే సింగపూర్ సహకారం, పెట్టుబడులకోసమే ముఖ్యమంత్రి సింగపూర్ వెళ్లారు : ప్రత్తిపాటి.

బొప్పూడిలో రూ.81.40 లక్షల జలజీవన్ మిషన్ నిధులతో చేపట్టిన మంచినీటి చెరువు పునరుద్ధరణ పనులకు శంఖుస్థాపన ప్రత్తిపాటి







**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 27 :**
చంద్రబాబు నాయకత్వంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమం ప్రజలకు అందుతోందని, తల్లికి వందనం సాయం, పింఛన్ల పంపిణీలో చేతికి ఎముకలేకుండా ప్రభుత్వం ప్రజలసంక్షేమానికి పాటుపడుతోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సుపరి పాలనలో తొలి అడుగు ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా చిలకలూరి పేట మండలం బొప్పూడి, రాజాపేట, కొత్త రాజాపేట గ్రామాలలో ప్రత్తిపాటి పర్యటించారు. బొప్పూడిలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన అనంతరం... రాజాపేట, కొత్తరాజాపేటలో పర్యటించిన ప్రత్తిపాటి రూ.4లక్షలతో నిర్మించిన సీసీరోడ్లు ప్రారంభించారు.

**సుదీర్ఘ ప్రభుత్వం.. సమర్థ నాయకత్వంతోనే ప్రజల జీవితాల్లో మార్పులు**

రాష్ట్ర ప్రగతి.. మీ బిడ్డల భవిష్యత్ కోసం చంద్రబాబు కష్టపడుతున్నారనే వాస్తవాన్ని ప్రజలు గుర్తించాలని, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం కోసమే ముఖ్యమంత్రి సింగపూర్ పర్యటన చేపట్టారని ప్రత్తిపాటి చెప్పారు. సుదీర్ఘకాలం ఒకే ప్రభుత్వం, సమర్ధవంతమైన నాయకత్వంతోనే పేదల జీవితాల్లో గొప్ప మార్పువస్తుందని, రాష్ట్రం కూడా అన్నివిధాల అభివృద్ధి చెందుతుందని ప్రత్తిపాటి పునరుద్ఘాటించారు. చంద్రబాబు నాయకత్వంతోనే రాష్ట్రపురోగతి సాధ్యమన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై ప్రజలు ఆలోచించాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రభుత్వాలు మారితే నష్టం ప్రజలకు..రాష్ట్రానికేననే నిజం గ్రహించాలన్నారు. గతపాలకులు రోడ్లను పట్టించుకోకుండా గాలికి వదిలేస్తే, కూటమిప్రభుత్వం వచ్చినవెంటనే రోడ్లనిర్మాణం, మరమ్మతులపై దృష్టిపెట్టిందన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దుతో ప్రజల ఆస్తులు రక్షించిన నాయకుడు చంద్రబాబు. జగన్ ప్రత్యేకంగా ప్రజల ఆస్తుల్ని కాజేయడానికే ల్యాండ్ టైటిల్ యాక్ట్ అమలు చేశాడని, అలాంటి దుర్మార్గపు చట్టాన్ని అధికారంలోకి వచ్చిన నెలలోనే చంద్రబాబు రద్దుచేశారని ప్రత్తిపాటి చెప్పారు. ఆ చట్టం రద్దుతో ప్రజల ఆస్తులు..భూముల్ని రక్షించిన నాయకుడు చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వం జాతీయ రహదారి విస్తరణతో భూములు కోల్పోయిన వారికి తీవ్ర అన్యాయం చేసిందన్న ప్రత్తిపాటి... తాను ఎమ్మెల్యే అయ్యాకే డిజైన్ మార్పించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేశానన్నారు. వినాయకుడి గుడి, దర్గా, ఇతర ప్రభుత్వ భవనాలు పడగొట్టకుండానే జాతీయ రహదారి నిర్మాణం అలైన్ మెంట్ మార్పించి, విస్తరణ చేపట్టడం జరిగిందన్నారు. 695 మంది తల్లులకు రూ.90లక్షలకు పైగా తల్లికి వందనం సాయం ప్రభుత్వం అందించిందన్నారు. సంవత్సరానికి రూ.4కోట్ల పింఛన్లు ప్రభుత్వం గ్రామస్తులకు అందిస్తోందన్నారు.

**రూ.81.40 లక్షలతో బొప్పూడి గ్రామ తాగునీటి సమస్య పరిష్కరించాం..**

ప్రజలకోసం ఆలోచించే వారికి.. వారిని నిర్లక్ష్యం చేసేవారికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. గత పాలకులు ప్రజల సమస్యలను..వారి విన్నపాలను పూర్తిగా విస్మరించి, తమకు తోచిన విధంగా పనిచేశారన్నారు. జల్ జీవన్ మిషన్ కింద రూ.81.40లక్షలతో చేపట్టిన మంచినీటి సరఫరా పథకాన్ని పునరుద్ధరించామని, కోనాయకుంటను మంచినీటిచెరువుగా మార్చి, వాటర్ ట్యాంక్ నిర్మించి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించనున్నామని ప్రత్తిపాటి చెప్పారు. ఓగేరువాగులో పూడిక తీత పనులు ఇప్పటికే మొదలయ్యాయన్నారు. బొప్పూడి గ్రామపరిధిలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా లిఫ్ట్ నిర్వహణను సమర్ధవంతమైన ప్రైవేట్ కంపెనీకి అప్పగించనున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. గ్రామానికి చెందిన సంపన్నులు పీ-4లో భాగస్వాములు కావాలని, పేద కుటుంబాల్ని దత్తత తీసుకొని, వారి ఉన్నతికి సహకరించాలని ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జవ్వాజి మధన్ మోహన్, కందుల రమణ, అంబటి సొంబాబు, గుంటూ కోటేశ్వరరావు, గుంటూ సుబ్బారావు, గంజి శ్రీనివాసరావు, గోపాలం శ్రీనివాసరావు, ఇబ్రహీం , జున్ను బాబు, యంపరాల కృష్ణ, బిక్షాలు, మహిళా నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కృత్తివెన్ను మండలంలో ఇంటింటికీసుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో కాగిత కృష్ణ ప్రసాద్

ప్రతి సమస్యని పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వ ధ్యేయం







**మచిలీపట్నం (పెన్ పవర్) జూలై 27**
రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కృత్తివెన్ను మండలం గరిశపూడి పంచాయతీలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా ఇంటింటినీ సందర్శించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనుల గురించి స్థానిక కృత్తివెన్ను మండల ప్రజలకు వివరించారు. సుపరిపాలనకు తొలి అడుగులో భాగంగా డోర్ టు డోర్ క్యాంపెయిన్ పెడన నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, పోలింగ్ బూత్ ఇన్చార్జిల ఆధ్వర్యంలో గడపగడపకు తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్దకు వెళ్లి సంవత్సర కాలంలో ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు చేయబోతున్న మంచిని ప్రజలకు వివరించారు.. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, యూనిట్, బూత్ ఇన్చార్జులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి -కోడూరు ఎస్సై కే చాణక్య

**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 27**
ప్రతి ఒక్క వాహనదారుడు వాహన నిబంధనలను తప్పనిసరిగా తెలుసుకోవాలని అతివేగంగా వాహనాలు నడపవద్దని కోడూరు ఎస్సై కే చాణిక్య అన్నారు. ఆదివారం నాడు కోడూరు ప్రధాన సెంటర్ తో పాటు పలు చోట్ల వాహనాలను తనిఖీలు నిర్వహించి, పెండింగ్ చలానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా చాణిక్య మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరి హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని వాహనదారులు వారి యొక్క వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలను కూడా దగ్గర పెట్టుకోవాలని ఆయన తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, మద్యం తాగి ఎవరు కూడా వాహనాలు నడపవద్దని అన్నారు. ట్రైన్ ఎస్సై సిహెచ్ దివ్య ప్రకాష్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు





**పెన్ పవర్, గుంటూరు, జులై.27**
భారతీయ జనతాపార్టీ మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సాంబశివరావు ఆధ్వర్యంలో ఈరోజు మిస్సైల్ మాన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా పట్టాపురంలోని కలాం విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ కటిక పేదరికంలో పుట్టి న్యూస్ పేపర్ బాయ్ గా జీవనాన్ని సాగించి భారతదేశ రాష్ట్రపతిగా ఆయన ఎదగడాన్ని స్ఫూర్తిగా తీసుకొని అదే విధంగా ఒక సైంటిస్ట్ గా దేశానికి బ్రహ్మోస్ లాంటి మిసైళ్లను తయారు చేసుకునే స్థాయికి ఎదగడానికి ఆయన తోడ్పడ్డారు అని చెప్పి కొనియాడారు ఎంతో మంది యువతకు ఈదేశంలో ఆయన స్ఫూర్తి ప్రదాత అని తెలియజేశారు ఈకార్యక్రమంలో రాష్ట్ర బిజెపి మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షులు అబ్దుల్ ఖుద్దూస్, జోనల్ ఇంచార్జ్ షేక్ రఫీ, హేమంత్ సోలంకి, మైనారిటీ నాయకులు మౌలాలి, షేక్ ఫరానా, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు బజరంగ్ రామకృష్ణ, తోటశ్రీనివాస్, కార్యదర్శులు నారాయణరెడ్డి, నారదాసు వీరమణి, సురేష్ జైన్, పవన్ కుమార్, మనోజ్, అనిల్, వైవి సుబ్బారావు, తానుచింతల అనిల్, బోలగాని సాంబయ్య, తాడువాయి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్షిపణి పితామహులు, భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం

## మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఘన నివాళి






**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 27:**
మాజీ రాష్ట్రపతి,క్షిపణి పితామహులు డా.ఏ.పీ.జే.అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ విశ్వభారతి స్కూలు నందు ఏర్పాటుచేసిన మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ ప్రత్యేక కార్యక్రమములో సేవా సంఘేయులు ఘన నివాళులు అర్పించారు. మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ పెడన శాఖ అధ్యక్షులు పేరిశెట్టి నాగ రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ కృష్ణా జిల్లా సమన్వయ కమిటీ అధ్యక్షులు పొట్లూరి వీర శేషగిరి రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పొట్లూరి శేష గిరి రావు మాట్లాడుతూ భారతజాతి గర్వించదగ్గ గొప్ప మేధావి అబ్దుల్ కలాం గారు అని అన్నారు. 'మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా పేరుగడించారు. శాస్త్రవేత్తగా దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానం. సీనియర్ పాత్రికేయులు ముదిగొండ వీర భద్ర శాస్త్రి మాట్లాడుతూ తనదైన వ్యక్తిత్వం, ప్రసంగాలతో లక్షలాది మందిలో కలాం స్ఫూర్తి నింపారు అన్నారు. కలాం గా ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ రోజు (ఆదివారం) మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ నెలవారీ సమావేశములో భాగముగా విశ్వభారతి హైస్కూలు లో నిర్వహించిన కార్యక్రమములో కలాం కి ఆయన వర్ధంతి సందర్భముగా ఘనముగా నివాళులు అర్పించిన కార్యక్రమములో మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ పెడన శాఖ చైర్మన్ ఎ.వి.జి.ఎస్.ఆర్ ప్రసాద్(గౌరి మాస్టర్), వైస్ చైర్మన్ వుటూకూరి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కాగిత శంకర సాంబశివ రావు,కోశాధికారి కొట్టు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కలలు కనండి ,వాటిని సాకారం చేసుకోండి....అబ్దుల్ కలాం.

# తిమ్మాపురం వద్ద రోడ్డు ప్రమాదం

## ముగ్గురికి తీవ్ర గాయాలు




**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 27 :**
ఈరోజు మధ్యాహ్నం సమయంలో తిమ్మాపురం కొత్త బ్రిడ్జి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చిలకలూరిపేట నుండి గుంటూరు వైపు వెళ్తున్న బుల్లెట్ వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బుల్లెట్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో గాయపడిన ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వారిని వెంటనే గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి అక్కడ చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రులు మేడికొండూరు మండలం పాలడుగు గ్రామానికి చెందినవారిగా గుర్తించారు. అయితే, వారు స్పృహలో లేకపోవడంతో వారి పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించిన.... కంటి వైద్య నిపుణులు భానుమూర్తి

**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 27:**
సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో ప్రతినెల ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. సందర్భంగా ఆదివారం అరిసేపల్లి,చిట్టిపాలెం గ్రామం లో ఉచిత వైద్య శిబిరంలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరం లో 140 మంది పరీక్షలు చేయించుకోగా 15మంది కి కంటి ఆపరేషన్లు అవసరం వైద్యులు గుర్తించారు. ఆపరేషన్ అవసరమైన రోగులకు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు రిఫర్ చేశారు. ఉచిత కళ్లజోళ్లు రోగులకు పంపిణీ చేశా. దీనిలో భాగంగా ప్రముఖ ప్రభుత్వ కంటి వైద్య నిపుణుడు, ప్రభుత్వ సర్వజన వైద్య శాల డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ భానుమూర్తి పాల్గొని రోగులను పరీక్షించి, ఉచిత సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ పోతుకూరి ఆంజనేయులు,సమితి సేవాదళ్ సభ్యులు,చిట్టి పాలెం సర్పంచ్ రత్తయ్యా, తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఎమ్మెల్యే ఆనందబాబు మండలంలో విస్తృత పర్యటన

## -తూనుగుంట్ల సాయిబాబా



**భట్టిప్రోలు, పెన్ పవర్, జులై, 27**
భట్టిప్రోలు మండల పరిధిలోని పలు గ్రామాలలో వేమూరు శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు నక్కా ఆనందబాబు సోమవారం పలు గ్రామాలలో విస్తృత పర్యటన చేయనున్నట్లు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఉద్యాన శాఖ మరియు అజంత సోయా లిమిటెడ్,వేమూరు శాసనసభ్యులు ఆనంద బాబు గారి ఆధ్వర్యంలో మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమం, భట్టిప్రోలు,అద్దెపల్లి మరియు ఐలవరం చేనేత కార్మికులకు వర్క్ షెడ్స్ చెక్కులు పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. సాయంత్రం గం 3:00 లకు ఐలవరం గ్రామం లో చేనేత కార్మికులకు వర్క్ షెడ్స్ చెక్కులు పంపిణీ ఆనంద బాబు చేతుల మీదుగా జరుగుతుందన్నారు. సాయంత్రం గం 4:00 లకు సూరేపల్లి శివారు వేమవరం గ్రామం లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంత్రం గం 5:00 లకు కోనేటిపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో శాసనసభ్యులు ఆనందబాబు పాల్గొంటారని కావున భట్టిప్రోలు మండల పరిధిలోని కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయ గలరని సాయిబాబా కోరారు.

# గ్రామదేవతకు సారే సమర్పించిన ఆర్యవైశ్య మహిళలు




**భట్టిప్రోలు, పెన్ పవర్,జూలై, 27:**
మండల కేంద్రమైన భట్టిప్రోలు-అద్దేపల్లి గ్రామాలకు చెందిన ఆర్యవైశ్యులు శ్రావణ మాస పర్వదినం సందర్భంగా గ్రామ దేవత శ్రీ దండి పార్వతి అమ్మవారికి సారెను ఆదివారం సమర్పించారు. ఉదయం 9 గంటలకు మహిళలు పూజా సామాగ్రితో గ్రామోత్సవంను మేళ తాళాలతో ప్రారంభించి అద్దేపల్లి,భట్టిప్రోలు అమ్మవారి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.పలు ప్రాంతాలలో ఉన్న పోతురాజు శిలల వద్ద పూజలు చేసి అనంతరం గ్రామ దేవత దండీ పార్వతి అమ్మవారి కోవెల కు వెళ్లి,నైవేద్యాలు చెల్లించి, మొక్కుబడులను సమర్పించి అమ్మవారి పారాయణంను ఆలపించారు.ఈ కార్యక్రమాలను ఆర్యవైశ్య సంఘం మరియు మహిళా సంఘం సభ్యులతో పాటు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా,శుక్రవారోత్సవ కమిటీ నిర్వాహకురాలు బూర్లె అరుణకుమారి లు పర్యవేక్షించగా,మాటూరు గృహలక్ష్మి, తూనుగుంట్ల లక్ష్మీపార్వతి,మద్దుల నలిని తదితరులు పాల్గొన్నారు.అధిక సంఖ్యలో మహిళలు పురుషులు విచ్చేశారు.

# ఈ నెల 28వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## మీకోసం నిర్వహిస్తాం-ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ



**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 27:**
ఈ నెల 28వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమం జరుగుతుందని ఇన్చార్జి కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చున్నారు. అలాగే అర్జీదారులు వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ కోరారు.

# డ్రోన్ కెమెరాలతో క్షేత్రస్థాయిలో అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు చెక్ - జిల్లా పోలీస్ యంత్రాంగం

## కృష్ణాజిల్లా వ్యాప్తంగా డ్రోన్ కెమెరాల నిఘా




**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 27**
సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందుపుచ్చుకొని, స్మార్ట్ పోలీస్ విధానంతో డ్రోన్ కెమెరాలతో అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు చెక్ పెడుతూ ఎవరైనా పోలీస్ ఆదేశాలను మీరితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కృష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగం. కృష్ణాజిల్లా వ్యాప్తంగా డ్రోన్ కెమెరాల నిఘాను మరింత పటిష్టం చేసి అసాంఘిక కార్యకలాపాలను, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారిని నిలవరిస్తూ వారిపై చర్యలకు ఉపక్రమిస్తున్నారు. ఈ క్రమంలో ఈరోజు పమిడిముక్కల పోలీస్ స్టేషన్ పరిధిలోని గడ్డిపాడు గ్రామ శివారులో బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిని డ్రోన్ కెమెరా పరిశీలనలో గుర్తించి, సంబంధిత పోలీసు వారికి సమాచారం అందించగా, పోలీసువారూ వచ్చి మద్యం సేవిస్తున్న 5 మంది వ్యక్తులను అదుపులోనికి తీసుకొని వారిపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు.

# స్మార్ట్ మీటర్లతో ప్రజలను ఆర్థిక దోపిడీ

## -పి నాగాంజనేయులు.




**భట్టిప్రోలు, పెన్ పవర్ జులై, 27**
స్మార్ట్ మీటర్ల కు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పి.నాగాంజనేయులు; పిలుపునిచ్చారు. ఆదివారం భట్టిప్రోలు సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ రంగాన్ని ప్రైవేటీ కరణలో బాగంగా రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పేరుతో; అదాని కంపెనీ ప్రజలను ఆర్థిక దోపిడి చేసేందుకు ప్రభుత్వం బాటలు వేస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటు చేస్తే పగలగొట్టండి అంటూ పిలుపు నివ్వడమే కాక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలను పెంచమని ట్రూఆఫ్ చార్జీలను రద్దు చేస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపిందని;ఆయన విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వ,ప్రజల సొమ్మును దోచిపెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని నాగాంజనేయులు విజ్ఞప్తి చేశారు. బలవంతంగా ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ మీటర్ల విధానాన్ని విడనాడాలని,పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని, సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని నాగాంజనేయులు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ నాయకులు గొట్టుముక్కల బాలాజీ, బండారు శ్రీనివాసరావు, ఎఐవైఎఫ్ నాయకులు విష్ణుమొలకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ మంత్రి విడదల రజని

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 27**
దివంగత మాజీ రాష్ట్రపతి, భారత రత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతినిపురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు మాజీ మంత్రి విడదల రజని.ఈ సందర్భంగా విడదల రజని మాట్లాడుతూ, అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన నిస్వార్థ సేవ, దూరదృష్టి, యువతకు స్ఫూర్తినిచ్చే నాయకత్వం ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. క్షిపణి శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా ఆయన దేశాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. కలాం ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రముఖ వైద్యులు, మాజీ ఎంపిటిసి డా. జేవి బ్రహ్మంకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ జులై 27**

గిద్దలూరు పట్టణంలోని పాండురంగారెడ్డి నగర్ నివాసం ఉంటూ ఆనారోగ్యంతో శనివారం నాడు స్వర్గస్తులైన డా. జేవి బ్రహ్మం (75) మృతి పట్ల గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి విచారం వ్యక్తం చేస్తూ ఆయన భౌతికాయంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. డాక్టర్ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. డాక్టర్ జె వి బ్రహ్మం గిద్దలూరు మండల పరిషత్ లో రెండు మార్లు ఎంపిటిసి గా ఉన్నారు , వారికుటుంభం మొదటినుంచి రాజకీయాల్లో ఉన్నారు . బ్రహ్మం తండ్రి డాక్టర్ జె వి నారాయణ ఎమ్మెల్యే గా పోటీ చేశారు . జెవి బ్రహ్మం కూడా తండ్రి అడుగు జాడలో నడిచి రాజకీయ ప్రవేశం చేసి రెండు మార్లు ఎంపిటిసిగా విజయం పొంది ఆ పదవిని చేపట్టి ప్రజాసేవచేశారు. మరో మారు సర్పంచ్ పదవి కోసం పోటీ పడ్డారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తో పాటు గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, కౌన్సిలర్లు లోక్కు రమేష్, బిల్లా రమేష్, పందిటి రజిని బాబు, గుర్రం దానియేలు, ఉలాపు బాలచెన్నయ్య, అంగం శ్రీను, వేములపాటి చంటి, మానం ప్రభాకర్, చెన్నయ్య, స్థానిక నాయకులు, పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు.

## వీరేపల్లిలో ఉత్సాహంగా సుపరిపాలనలో తొలి అడుగు

**కరపత్రాలతో ఇంటింటికీ టీడీపీ నాయకులు**





**ఉలవపాడు, పెన్ పవర్, జులై 27**

కూటమి ప్రభుత్వం తన పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో తెలుగుదేశం నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మండలంలో ఉత్సాహంగా కొనసాగుతోంది.; నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి, కూటమి పాలన గురించి వివరిస్తూ, ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్నారు. అభివృద్ధి పథకాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు అందజేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మండలంలోని వీరేపల్లి గ్రామ పంచాయితీలో ఆదివారం టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ పర్యటించారు. రాబోయే నాలుగేళ్లలో ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలను గ్రామస్థులకు వివరించారు.; ప్రభుత్వ పథకాలు అందని లబ్ధిదారులకు, అన్ని పథకాలు అందేలా చూస్తామని హామీఇచ్చారు. అస్తవ్యస్తమైన రాష్ట్రాన్ని చంద్రబాబు గాడిలో పెడుతూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని వారు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో;ఎం.గురవయ్య, .వై.నతానియేల, జీ.సత్యం, టీ.ప్రభాకర్, ఎం.నాయుడు, డీ.నరసింహారావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# నాయనందకరం నలమల్ల అడవులు

### పచ్చని తివాచీ పరిచినట్లుగా నలమల్ల కొండలు -అడవి గుండా వంపుసొంపుల హైవే రోడ్డు అహ్లాదం

### నాటి బ్రిటీష్ దొరలు రైల్వే లైకు నిర్మించిన ఉయ్యాల వంతెన పిల్లర్లు













**గిద్దలూరు పెన్ పవర్ జులై 27**

గిద్దలూరు నుంచి నంద్యాల వెళ్ళేమార్గంలో 23 కిలోమీటర్ల నలమల్ల అడవులు ప్రకృతి శోభను సంతరించుకుని నాయనానందకరంగా ఉన్నాయి. అడవి , కొండలు పచ్చని తివాచీ పరిచినట్లుగా ఆహ్లాదకరమై కనువిందుచేస్తున్నాయి. ఈరహదారిలో రైల్లోగాని , బస్ లోగానే ప్రయాణం చేస్తుంటే నలమల్ల అందచందాలు చూస్తూ మై మరచిపోవాలసిందే. గిద్దలూరు దాటినా తరువాత దిగువ మెట్ట నుండే నలమల్ల అందచందాలు తిలకించవచ్చు. ఈ ఘాట్ రోడ్డు అనంతపురం-గుంటూరు హైవే రోడ్డు. ఈ అటవీ గుండానే గుంటూరు- గుంతకల్ రైల్ మార్గం కూడా ఉంది. రైల్ మార్గంలో రెండు సొరంగ మార్గాలుకుడా ఉన్నాయి. నాటి బ్రిటీష్ దొరలు ఈ అటవీ మార్గం గుండా రైలెమార్గం నిర్మించారు. ఎత్తయిన రెండు కొండలను, లోతైన లోయను అధిగమించేందుకు నాటి రైల్వేశాఖ దొరభావి వంతెనను నిర్మించింది , నాడు ఈవంతెన అప్పట్లో ఏ టెక్నాలజీ లేకుండానే అద్భుతంగా



నిర్మించారు. కేవలం గచ్చు రాతి తో ఎత్తయిన పిల్లర్లు నిర్మించి బ్రిటన్ నుంచి ఉక్కుతో తయారు అయిన వంతెనను ఏర్పాటుచేశారు . నాడు ఈ వంతెనను దొరభావి వంతెన , ఉయ్యాల వంతెన అనికూడా అంటారు. కానీ డబ్లిగ్ కావటంతో ఈ దొరభావి వంతెన తీసేశారు .కానీ నాడు నిర్మించిన పిల్లర్లు మాత్రం చెక్కు చెదరక నాటి తీపిగుర్తులను గుర్తుచేస్తున్నాయి. ఇక రోడ్డు మార్గం లో రోడ్డు వంపుసొంపుల తో వయ్యారంగా సాగుతుంది , రోడ్డు కిరువైపుల పచ్చని చెట్లు గుంపుగా అటు, ఇటు అల్లుకొని ఉండటంతో చల్లని చెట్ల పొదల్లో ప్రయాణం చేసినట్లుగా ఉంటుంది. ఈ ఏడాది మే,జూన్ మాసాల్లో వర్షాలు కురవడంతో అటవీ పచ్చగా చిగురించి పచ్చని తివాచి పర్చినట్లు ఆహ్లాదకరంగా మారింది. కొండగడ్డి పెరిగి ఉండటం , చెట్లన్నీ చిగురించి అటవీ కనువిందు చేస్తుంది. ఈ నలమల్ల అటవీ అందాలను చూచి తీరవాల్సిందే ప్రయాణంలో పక్షుల కిలకిలా రావాలు, కోతుల కిచ కిచలు ఇతర జంతువుల ఘీంకారాలు , ఈలలు వినసొంపుగా ఉంటాయి. ఈ నల్లమల అతివిలో ప్రయాణం ఓ మధురానుభూతి. చూచి తరించాల్సిందే.

## పశువుల యజమానులకు అవగాహన సదస్సు - బందరు డి.ఎస్.పి





**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 27:**

బందరు డి.ఎస్.పి సిహెచ్ . రాజా ఆధ్వర్యంలో బందరు పట్టణ పశువుల యజమానులతో స్థానిక ట్రాఫిక్ పోలీసు స్టేషన్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో పలువురు పశువుల యజమానులతో డి.ఎస్.పి ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. పట్టణంలో పలు ప్రాంతాల్లో రోడ్లపై విచ్చలవిడిగా పశు సంచారం ఉందని, దానివలన అనేక ప్రమాదాలు జరిగి ప్రయాణీకులు, వాహన దారులు తీవ్రంగా గాయాలు పాలవుతున్నారని ఒక్కోసారి చనిపోవడం కూడా జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వ చొరవతో బందరు పోర్టు మరియు ఇతర అభివృద్ధి పనులతో బందరు పట్టణ సుందరీకరణ కార్యక్రమం జరగబోతుందని అలాంటి సమయంలో రోడ్లపై పశు సంచారం వలన మన ప్రతిష్ఠ మసక మారుతుందని అన్నారు. త్వరలో పోలీసు శాఖ, మున్సిపల్ కార్పొరేషన్ మరియు పశు సంవర్ధక శాఖ కలిసి సంయుక్తంగా ఒక కార్యక్రమం నిర్వహించబోతున్నామని ఇకపై బందరు పట్టణంలో విచ్చలవిడి పశు సంచారం సహించేది లేదని, ఇందుకు పశు యజమానులు సహకరించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా పశువులను నిర్లక్ష్యంగా రోడ్లపై వదిలిన యజమానులపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేసి చట్టప్రకారం వారి మీద కఠినమైన చర్యలు తీసుకుంటామని నోటీసులు ఇచ్చి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ సున్న రాజు ట్రాఫిక్ ఎస్సై లు ఎ. బాలాజీ, ఎస్.వెంకటేశ్వరావు,ఎ.రామశాస్త్రులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆగస్టు 3న ఏపీటీఎఫ్ నూతన కౌన్సిల్ సమావేశం

### కరపత్రం ఆవిష్కరించిన శ్రీనివాస వర్మ

**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 27**



ఆగస్టు 3న సి యస్ పురం లో జరగనున్న ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ( ఏపీటీఎఫ్) నూతన కౌన్సిల్ సమావేశం కరపత్రాన్ని తెలుగుదేశం పార్టీ ప్రముఖ నాయకులు శ్రీనివాస వర్మ చింతపూడి లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయుల హక్కుల కోసం ఎప్పుడూ తమ పార్టీ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, సమావేశాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ సి యస్ పురం నాయకులు షేక్ నాయబ్ రసూల్,, తోట శ్రీనివాసులు, డి సుబ్బరాయుడు, బి శ్రీనివాసులు, సి.హెచ్.చంద్ర శేఖర్, బత్తుల రవీంద్ర, బి శివప్రసాదాచారి, ఎలికా శ్రీనివాసులు, కె చెన్నయ్య, ఎస్ యం షరీఫ్, సయ్యద్ ఖాజా రహంతుల్లా, జి మల్లికార్జున రాజు, ముప్పాళ్ళ ప్రసాద్, జి పుల్లయ్య, బి చిన్న నారాయణ, యన్ గాంధీ, పెంచల నరసయ్య, బి విష్ణు, షేక్ హమ్మద్, మస్తాన్ వలి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నారాయణస్వామి ఆలయంలో అభిషేకోత్సవం, గోపూజ,మహా నైవేద్యం







**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 27**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానంలో స్వామివారికి భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకోత్సవం, గోపూజ, మహా నైవేద్యం అర్చకుల వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భముగా అర్చకులు మంకాళ ప్రసాద్ శర్మ పంచామృతాలతో స్వామివారి మూల విరాట్ మరియు శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులను అభిషేకం పట్టు వస్త్రాలతో పూలమాలలతో అలంకరణ చేసి శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు, శ్రీ నారాయణ స్వామి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజంత్రీల మేళతాళాల నడుమ వేదమంత్రాలతో గోశాలలో గోపూజ కార్యక్రమం,ఆలయ ఆవరణం చుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగలిని మహా నైవేద్యంగా స్వామివారికి సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు భక్తులకు గోత్రనామాలతో ఆశీర్వదించి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు తదుపరి భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాలకు భక్తులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.